

నిరసన తెలుపుతున్న టీజీయూఈఈయూ నాయకులు

ఆర్టిజన్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

● దక్షిణ డిస్కం ప్రధాన కార్యాలయం వద్ద టీజీయూఈఈయూ ధర్నా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల్లో స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ఐదేళ్లు పూర్తయిన ఆర్టిజన్‌లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీయూఈఈయూ) ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టిజన్లు ఖైరతాబాద్ దక్షిణ డిస్కం ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంతకుముందు మింట్‌కాంపౌండ్ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీగా మింట్‌కాంపౌండ్ చౌరస్తా నుంచి దక్షిణ డిస్కం ప్రధాన కార్యాలయానికి తరలివెళ్లారు. విద్యుత్ సంస్థలు ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కార్మికులను పై గ్రేడ్‌కు ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో ఆర్టిజన్లు పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

● ఏఏపీఐ అధ్యక్షుడు డాక్టర్ సతీష్



బంజారాహిల్స్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కోల్‌కతాలో మెడికల్ విద్యార్థినిపై ఇటీవల జరిగిన అత్యాచార, హత్య ఘటనను అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా ఆరిజన్(ఏఏపీఐ) ప్రెసిడెంట్ డాక్టర్ సతీష్ కత్తుల ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానన్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో డాక్టర్లకు తగినంత భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనుముదిరాజ్

హైడ్రా లాంటి సంస్థను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలి

● 40 వేలకు పైగా ఉన్న చెరువులు, కుంటలను రక్షించాలి

● తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం అధ్యక్షుడు శ్రీనుముదిరాజ్

పంజాగుట్ట, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మహా నగరంలో చెరువులు, కుంటల రక్షణ కోసం ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి.శ్రీను ముదిరాజ్ సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. హైడ్రాను ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, దానిని నడిపిస్తున్న కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరం, శివారు ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాల నుంచి చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవుతున్నాయని, అందులో బహుళ అంతస్తుల భవనాలు, ఫామ్ హౌస్‌లు వెలిశాయని అన్నారు. చెరువులు, కుంటలను రక్షించడానికి, సహజ వనరులను కాపాడడానికి ప్రత్యేక అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఏర్పాటు చేసిన కొన్ని రోజుల్లోనే చెరువులు, కుంటల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేసిందని అన్నారు. సీఎం చొరవతో ఏర్పాటు అయిన హైడ్రాతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50 లక్షలమంది మత్స్యకారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇలాంటి సంస్థలు ఏర్పాటు చేసి 40 వేల చెరువులను కాపాడాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికారప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, ఉప్పరవేని రంజిత్ ముదిరాజ్, ఎస్.మహేష్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ప్రొఫెసర్ సునీల్‌కుమార్



అడ్డగుట్ట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్‌గా జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ కె.సునీల్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు వైద్యశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గాంధీ మెడికల్ కాలేజీలో 1982లో ఎంబీబీఎస్‌లో చేరిన ఆయన ఉస్మానియా మెడికల్ కాలేజీలో 1993లో ఎంఎస్ పూర్తి చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయనను ప్రభుత్వం గుర్తించి గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించింది. అదేవిధంగా గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్లుగా ప్రొఫెసర్ వినయ్ శేఖర్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ శ్రీహరి (రేడియాలజీ) ఇతర ప్రాంతాలకు బదిలీ చేయగా వీరి స్థానంలో డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్‌కుమార్‌తో పాటు ప్లాస్టిక్ సర్జరీ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ సుబోధ్ కుమార్‌లను ప్రభుత్వం నియమించింది.

కుంభవృష్టి

- అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు భారీ వర్షం
- చెరువులు, నదులను తలపించిన రహదారులు
- ఎర్రమంజిల్ కాలనీలో కూలిన భారీ వృక్షం, ప్రహరీ
- మధురానగర్ కాలనీలో తెగిన విద్యుత్ తీగలు
- 12 గంటలకు పైగా నిలిచిన విద్యుత్ సరఫరా
- వాహనదారులు, స్థానికుల ఇబ్బందులు

పంజాగుట్ట, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజామున వరకు కురిసిన భారీ వర్షానికి జన జీవనం అతలాకుతలం అయ్యింది. అమీర్‌పేట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ, వెంగళరావునగర్, మధురానగర్, శ్రీనివాసనగర్ వెస్ట్, సోమాజిగూడ, ఎర్రమంజిల్, బీఎస్ మక్తా, ఎంఎస్ మక్తా, రాజ్‌నగర్, హరిగేట్, తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి.

పంజాగుట్ట కాలనీలో పైఅంతస్తు పిట్టగోడ కూలి కింద ఉన్న వాహనాలపై పడడంతో కారు అద్దం ధ్వంసమైంది. ఓ చెట్టు కూలింది. ఎర్రమంజిల్ కాలనీలోని శాంతిసౌధ అపార్ట్‌మెంట్ ముందు భారీ వృక్షం వేళ్లతో సహా రహదారికి అడ్డంగా నేలకొరగడంతో ప్రహరీ కూలిపోయింది. విద్యుత్ తీగలు, ఇతర కేబుల్స్ తెగిపోయాయి. దీంతో పలువాహనాలు దెబ్బతిన్నాయి. భయాందోళనకు గురైన స్థానికులు జీహెచ్‌ఎంసీ అత్యవసర విభాగం సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే వచ్చి ఆయా ప్రాంతాల్లో చెట్టుకొమ్మలు తొలగించే పనిని ప్రారంభించారు. విద్యుత్ అధికారులు తిరిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపట్టారు.

వెంగళరావునగర్ డివిజన్‌లో..

మధురానగర్, వెంగళరావునగర్ కాలనీల్లో చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. మధురానగర్ సీఈఎఫ్- బ్లాక్‌లలో చెట్టుకొమ్మలు విరిగి 11కేవీ విద్యుత్ తీగలపై పడడంతో తీగలు తెగిపోయాయి. దీంతో అర్ధరాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేపట్టారు. పెద్ద ల్యాడర్ తెప్పించి, తీగలపై పడ్డ చెట్టుకొమ్మలను తొలగించారు. మంగళవారం మధ్యాహ్నం వరకు తెగిపోయిన విద్యుత్ తీగలను మళ్లీ కలిపి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. 11కేవీ విభాగం డీఈ శ్రీనివాస్, ఏఈ తిరుపతిరావు, ఇతర అధికారులు, మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ప్రతాప్‌రెడ్డి, కోడె సాంబశివరావు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. వెంగళరావునగర్ కాలనీలో స్థానికుల ఫిర్యాదు మేరకు జీహెచ్‌ఎంసీ అత్యవసర విభాగం సిబ్బంది చెట్టుకొమ్మలను తొలగించారు.

చెరువులను తలపిస్తున్న రహదారులు

ఖైరతాబాద్ నుంచి ఎర్రగడ్డ ప్రధాన రహదారిలోని ఖైరతాబాద్, కేసీపీ చౌరస్తా, రాజ్‌భవన్ రోడ్, నిమ్స్ ఆస్పత్రి, మోడల్ హౌస్, మసీద్, పంజాగుట్ట మెట్రోస్టేషన్, అమీర్‌పేట బాటా రహదారి, మైత్రివనం చౌరస్తా, వెస్ట్ శ్రీనివాసనగర్, మధురానగర్, బల్కంపేట, ఎస్‌ఆర్‌నగర్, ప్రజాభవన్, బంజారాహిల్స్ రోడ్ నం.1, శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారి, శ్రీకృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో రహదారులు చెరువులను తలపించాయి. కేసీపీ చౌరస్తా, రాజ్‌భవన్ రహదారిలో నిర్మిస్తున్న భారీ ఇంకుడు గుంతలు వర్షపు నీటితో నిండిపోయాయి.


ఎర్రమంజిల్ శాంతిసౌధ అపార్ట్‌మెంట్ వద్ద నేలకొరిగిన భారీ వృక్షం


మధురానగర్‌లో విద్యుత్ తీగలకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది


ఎర్రమంజిల్‌లో కూలిన అపార్ట్‌మెంట్ ప్రహరీ



పంజాగుట్ట కాలనీలో కూలిన రేకుల షెడ్


భారీ వర్షానికి ఎర్రగడ్డ జాతీయ రహదారిలో నిలిచిపోయిన వాహనాలు

భారీ వర్షం.. నిలిచిన ట్రాఫిక్

ఎర్రగడ్డ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎర్రగడ్డలోని పలు బస్తీలలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై మోకాలి లోతు వరకు నీరు నిలిచిపోయాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బంజారానగర్, ప్రేమ్‌నగర్, ఛత్రపతి శివాజీనగర్, న్యూ ప్రేమ్ నగర్లలో ఇళ్లలోకి నీరు చేరాయి. దాంతో స్థానికులు నీటిని బయటకు పంపించడానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు. భారీ వర్షాలకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఎర్రగడ్డ జాతీయ రహదారిలో రెండువైపులా గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. ఇటు మూసాపేట వరకు అటు ఎస్.ఆర్.నగర్ వరకు టాపిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

హైటెక్‌సిటీలో..

మాదాపూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ హైటెక్‌సిటీలో కురిసిన భారీ వర్షానికి రోడ్లు చెరువులను తలపించాయి. మాదాపూర్, హైటెక్‌సిటీలో పలు రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోయాయి. దీంతో గంటల తరబడి ట్రాఫిక్‌లో వాహనదారులు చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓవైపు వర్షం... మరోవైపు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర అసహనానికి గురయ్యారు. ఐటీ కారిడర్‌లో ఎటుచూసిన వాహనాలే దర్శనమిచ్చాయి.

గురుబ్రహ్మనగర్‌ను తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు

● కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

బంజారాహిల్స్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నందగిరి హిల్స్ సమీపంలో గిరిజనుల నివాసాలు ఉన్న గురుబ్రహ్మనగర్ బస్తీని తరలించేందుకు ఎమ్మెల్యే దానం నాగేందర్ కుట్ర చేస్తున్నారని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆరోపించారు. బస్తీలో ఉన్న గుడిసెలను తొలగించి మరోచోట వేసుకోవాలంటూ బస్తీ వాసులను బెదిరిస్తున్నారన్నారు. గురుబ్రహ్మనగర్‌లో స్థానికులతో కలిసి పక్కా గృహాలు నిర్మించాలని కోరుతూ మంగళవారం ధర్నా చేశారు. దానంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వెల్దండ వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ 40సంవత్సరాల క్రితం ఏర్పడిన గురుబ్రహ్మనగర్‌లో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 272 మందికి పట్టాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మొదట్లో నందగిరిహిల్స్ కాలనీ వాసులు వ్యతిరేకించి కోర్టులో కేసు వేసినప్పటికీ 2021లో దాన్ని ఉపసంహరించుకొని బస్తీ ఏర్పాటుకు మద్దతు ఇచ్చారన్నారు. కానీ, ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు కానీ, పట్టాలు ఉన్న గుడిసెలను కాలనీ నుంచి తొలగించి సమీపంలో ఉన్న పార్కు స్థలంలో వేసుకోవాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ స్వయంగా బస్తీవాసులకు చెప్పారన్నారు. ఇలాంటి చర్య కారణంగా అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హక్కులను గిరిజనులు కోల్పోయే ప్రమాదం పొంచిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలు ఉంటున్న భూమిని తమ వశం చేసుకునేందుకు కొంతమంది కలిసి నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. గిరిజనులకు అన్యాయం చేస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్ తరఫున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి బస్తీ వాసులకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.


గురుబ్రహ్మనగర్‌లో బస్తీ వాసులతో కలిసి ధర్నా చేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

న్యూస్ ఫొటోగ్రాఫర్ పాత్ర కీలకం

బర్కత్‌పుర, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): శక్తివంతమైన వార్తా చిత్రాన్ని రూపొందించడంలో న్యూస్ ఫొటోగ్రాఫర్ పాత్ర అత్యంత కీలకమైనదని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన-2024ను మంగళవారం పొన్నాల లక్ష్మయ్య సందర్శించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఫొటోలను ఆయన వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫొటో జర్నలిస్టులు తమ పత్రికల్లో పక్షపాతం లేని ఛాయాచిత్రాల ద్వారా వాస్తవికతను బహిర్గతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం ప్రతియేటా నిర్వహించే న్యూస్ ఫొటో పోటీలు, ఉత్తమ ఫొటో జర్నలిస్టుల పురస్కారాల అందజేత నిర్వహణ బాధ్యతను పొన్నాల ఫౌండేషన్ తీసుకుంటుందన్నారు. అందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ఫౌండేషన్ అందజేస్తుందని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వరకాల యాదగిరి, తెలంగాణ ఫొటో జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి, కోశాధికారి అనిల్ కుమార్ కర్ణకోటి, కార్యవర్గ సభ్యులు నక్క శ్రీనివాస్, పి.మోహనచారి, సభ్యులు ఎస్.శ్రీధర్, వెంకటేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.


ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న పొన్నాల లక్ష్మయ్య


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మజర్ తదితరులు

నాలెడ్జ్ జంక్షన్ పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయిత చేపూరి శంకరరావు రచించిన నాలెడ్జ్ జంక్షన్ ఆఫ్ ఎయిల్‌మెంట్స్ పుస్తకావిష్కరణ సభ మంగళవారం అశోక్‌నగర్ వెల్ఫేర్‌సెంటర్‌లో జరిగింది. కోవా సంస్థ డైరెక్టర్ డా. ఎం మజర్ హుస్సేన్ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అనారోగ్యానికి దూరంగా ఎలా ఉండాలి, అనారోగ్యం బారిన పడితే ఎలా కాపాడుకోవాలో పుస్తకంలో శంకరరావు చక్కగా వివరించారని చెప్పారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు ఖాజాకు వీల్‌చైర్, రమేష్‌యాదవ్‌కు రూ.5 వేలు, వెన్నెముక బాధితుడు మధుసూదన్‌కు రూ.1,500 అందజేశారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని సభలో పాల్గొన్న అందరికీ తులసిమొక్కలు బహూకరించారు. రచయిత్రి గురజాడ శోభాపేరిందేవి, నీలం సంధ్య, పద్మ, శంకర్‌రావు, యాదగిరి, కత్తుల బాలు, ప్రకాష్‌రెడ్డి, జానకి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

చిక్కడపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందాడు. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పాట్నాకు చెందిన శివశంకర్‌కుమార్, శోభ చిన్న కుమారుడు నిఖిల్‌కుమార్ (21) రాంనగర్ పయనీర్ కాలేజీలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు మూడో సంవత్సరం చదువుతున్నాడు. రాంనగర్‌లో ఓ రూమ్‌లో ఉంటున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో పల్సర్ బైక్‌పై వీఎస్టీ నుంచి రాంనగర్‌లో కాలేజీకి వెళ్తున్నాడు. అదే సమయంలో పటాన్‌చెరుకు చెందిన బాలాజీ రాంనగర్ చౌరస్తా నుంచి కారులో వేగంగా వెళ్తూ నిఖిల్‌కుమార్ బైక్‌ను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన బాలాజీ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. మృతుడి బాబాయి బిపిన్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బంజారాహిల్స్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందాడు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండకు చెందిర ఆరోళ్ల సత్యనారాయణ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 17న ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. మరుసటి రోజు భార్య శ్రీదేవికి ఫోన్ చేసి తనకు గచ్చిబౌలిలో పని ఉందని 19వ తేదీన తిరిగి వస్తానని చెప్పాడు. ఈనెల 19న గుర్తుతెలియని వ్యక్తి శ్రీదేవికి ఫోన్ చేసి సత్యనారాయణ బంజారాహిల్స్ దేవరకొండ బస్తీలో చనిపోయాడని చెప్పాడు. వెంటనే ఆమె అక్కడికి వెళ్లి చూడగా సత్యనారాయణ మరణించి ఉన్నాడు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా, సత్యనారాయణ మరో యువతితో మృతి చెందిన గదిలో ఉన్నట్టు తెలుసుకున్న శ్రీదేవి తన భర్త మరణంపై అనుమానాలు ఉన్నాయంటూ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించాయి. ఆయా ప్రాంతాల్లో రాజీవ్‌గాంధీ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.


ఖైరతాబాద్ రాజీవ్‌కూడలి వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పి.విజయారెడ్డి తదితరులు
- ఖైరతాబాద్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి)


రాజీవ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, యూత్ కాంగ్రెస్ నాయకులు అభిషేక్ అడపా తదితరులు
- బేగంపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి)


బోరబండ బస్టాప్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బాబా ఫసియూద్దీన్, మహేష్‌గౌడ్, ఆనంద్‌కుమార్, లఖాన్‌నాయక్, సంతోష్‌కుమార్, రామకృష్ణ, మహేందర్‌గౌడ్
- బోరబండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి)


వెంగళరావునగర్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేత డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి, కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు
- పంజాగుట్ట, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి)


ఏజీ కాలనీలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు కృష్ణకుమార్, నర్సింగరావు, మల్లేష్, సర్దార్, అబ్దుల్ ఖురేషి, సురేష్ గౌడ్ తదితరులు
- ఎర్రగడ్డ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి)


రహ్మత్‌నగర్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు
- యూసుఫ్‌గూడ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి)



డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

మౌలిక వసతులు కల్పిస్తా : ఎమ్మెల్యే శ్రీగణేష్

తిరుమలగిరి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మంగళవారం బొల్లారంలోని అంబేడ్కర్‌నగర్‌లో పర్యటించారు. స్థానికుల ద్వారా డ్రైనేజీ సమస్యను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా ఎమ్మెల్యే నిధులను వెచ్చించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కంటోన్మెంట్ అధికారులు శానిటరీ ఇన్‌చార్జి మహేందర్, కాంగ్రెస్ నాయకులు రామ్, ప్రేమ్, మన్ను తదితరులు పాల్గొన్నారు.



బౌద్ధనగర్‌లో నిర్వహించిన వరల్డ్ మస్కిటో డే ర్యాలీలో కార్పొరేటర్ కంది శైలజ

దోమల నివారణకు తగిన చర్యలు

● కార్పొరేటర్ కందిశైలజ

బౌద్ధనగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్ డివిజన్లో దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టామని స్థానిక కార్పొరేటర్ కందిశైలజ తెలిపారు. వరల్డ్ మస్కిటో డే పురస్కరించుకుని మంగళవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కార్పొరేటర్ పాల్గొన్నారు. బౌద్ధనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీహాలు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వారాసిగూడ, ఎల్.ఎన్.నగర్, మార్కండేయనగర్ తదితర ప్రాంతాల మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం అధికారులు జి.చంద్రశేఖర్‌రెడ్డి, వై.శ్రీనివాస్, బి.సత్యనారాయణ, జి.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంటమాలజీ అధికారులు,సిబ్బంది

దోమల నివారణపై అవగాహన ర్యాలీ

పద్మారావునగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి బోయగూడ, ఐడీహెచ్ కాలనీ, గొల్ల కొమురయ్య కాలనీలలో మంగళవారం ఉదయం జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బందితో కలసి దోమల నివారణపై ప్రజా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్లకార్డులు చేతబూని దోమల నివారణ ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించాలని, పాత వస్తువులలో మురికినీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు వహించాలని, ప్రతీ శుక్రవారం డ్రై డేగా పాటించాలని ప్రజలకు తెలిపారు. ఏదైనా కారణంగా అనారోగ్యంపాలైనప్పుడు సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ బి.శ్రీనివాస్‌రెడ్డి, ఈఎఫ్ఎ రాజేందర్, సి.రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు వెళ్లిన యువతి అదృశ్యం

అడ్డగుట్ట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): విధులకని బయటికి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజారు తాతాచారి కాంపౌండ్ ప్రాంతానికి చెందిన నర్సింహ కుమార్తె ప్రియాంక(28) ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. ఈనెల 14న రోజులాగే డ్యూటీకని బయటికి వెళ్లిన కూతురు రాత్రి ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో వాకబు చేసినా ఫలితం లేకపోయింది. వెంటనే ఆమె తండ్రి నర్సింహ్మ ఈనెల 20న గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గోపాలపురం ఠాణా పరిధిలో విద్యార్థిని..

అడ్డగుట్ట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కాలేజీకి వెళ్లిన ఓ విద్యార్థిని కనిపించకుండాపోయింది. ఈ సంఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్డగుట్టకు చెందిన బాబురావు కుమార్తె పద్మావతి (19) సికింద్రాబాద్‌లోని అవినాష్ డిగ్రీ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతుంది. ప్రతి రోజులాగే ఈనెల 19న తండ్రి బాబురావు కుమార్తెను అవినాష్ కాలేజీ వద్ద దింపి వెళ్లిపోయారు. తిరిగి ఆరోజు కాలేజీ నుంచి ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో వాకబు చేసినా ఫలితం లేకపోయింది. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు మంగళవారం గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు కింద నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఐదుగురు సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

అడ్డగుట్ట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మధ్యరాత్రి నిర్మానుష్య ప్రదేశంలో ఒంటరిగా వెళుతున్న ప్రజల నుంచి సెల్‌ఫోన్లను కాజేస్తున్న ముగ్గురు వ్యక్తుల్ని గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్ రాణిగంజ్‌కు చెందిన మహ్మద్ మస్తాన్(22) సికింద్రాబాద్‌కు చెందిన మహ్మద్ యాకుబ్ (23)లు కలిసి నేరాలకు పాల్పడుతూ వచ్చిన డబ్బుతో సులువుగా డబ్బు సంపాదించి జల్సాలకు అలవాటుపడ్డారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సంగీత్ చౌరస్తా, ముఖ్యమైన కూడళ్ల వద్ద మధ్యరాత్రి సమయంలో ఒంటరిగా డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో ఒంటరిగా ఉండడం చూసి వీళ్ల వద్దకు వెళ్లి సెల్‌ఫోన్‌లను లాక్కొని పారిపోతున్నారు. నిత్యం ప్రజల నుంచి వరుస ఫిర్యాదులు రావడంతో సికింద్రాబాద్‌లో మాటు వేసిన గోపాలపురం క్రైమ్ కానిస్టేబుళ్లు నిందితులను ఎట్టకేలకు పట్టుకోగలిగారు. నిందితుల్లో మస్తాన్ టెంట్ హౌజ్‌లో పనిచేస్తూ గంజాయి విక్రయించేవాడు. నిందితుల్లో యాకుబ్ అనే వ్యక్తి హత్య కేసులు, చిన్న చిన్న కేసులు నేరాల్లో నిందితుల్లో ఉన్నారని విచారణలో వెల్లడైంది, సికింద్రాబాద్‌లో చోరీలకు పాల్పడిన సెల్‌ఫోన్లను ముషీరాబాద్‌కు చెందిన సయ్యద్ మస్తాన్‌కు తక్కువ ధరలకు విక్రయించేవారని పోలీసులు తెలిపారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో...

ఒంటరిగా కనిపించిన వ్యక్తుల నుంచి సెల్‌ఫోన్లను ఎత్తుకెళుతున్న ఇద్దరు నిందితులను తుకారాంగేట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. సీఐ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరికి చెందిన మాసమల్ల ప్రవీణ్ కుమార్ (25), కర్నాటకకు చెందిన హంగర్ బసవరాజు (55), ఇద్దరు సికింద్రాబాద్‌లో పరిచయమై స్నేహితులయ్యారు. తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మధ్యరాత్రి సమయంలో ఇద్దరూ కలిసి తిరుగుతూ ఒంటరిగా సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ వెళుతున్న వ్యక్తుల్ని నుంచి సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్లేవారు. అనేక వరుస ఫిర్యాదులు రావడంతో తుకారాంగేట్ క్రైమ్ కానిస్టేబుళ్లు ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఇద్దరూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారిస్తే తుకారాంగేట్, గోపాలపురం, మారేడుపల్లి, కుషాయిగూడ, మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ల పరిధిలో సెల్‌ఫోన్‌లను చోరీ చేసిన ఘటనలో అరెస్టు అయ్యారని పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీగణేష్



రాజీవ్ జయంతి వేడుకల్లో జంపన ప్రతాప్, మర్రి అమరేందర్‌రెడ్డి తదితరులు



సీతాఫల్‌మండి రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

సికింద్రాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు మంగళవారం లష్కర్‌లో ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత రాజీవ్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. బాలంరాయి వద్దనున్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక భారత రూపకర్తగా, ఐటీ విప్లవ పితామహునిగా రాజీవ్ గాంధీ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారని శ్లాఘించారు. శ్యామ్‌సన్‌రాజ్, ముప్పిడి గోపాల్, మురళి, సదానంద్‌గౌడ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, నయీం, బల్వంత్‌రెడ్డి, అష్రఫ్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

● బోయినపల్లిలోని కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్ వద్ద



తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పిస్తున్న జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి

జరిగిన రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్రి అమరేందర్‌రెడ్డి, సదానంద్, ముఖేష్‌యాదవ్, జమీల్, అరుణ్‌గౌడ్ పాల్గొన్నారు.

సీతాఫల్‌మండిలో..

బౌద్ధనగర్ : సీతాఫల్‌మండి చౌరస్తాలో మంగళవారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మహిళాధ్యక్షురాలు కవిత, సికింద్రాబాద్ ఏ, బీ బ్లాక్ అధ్యక్షులు జగదీశ్వరరావు (జగ్గు), నేతికార్ సురేష్‌లాల్, సికింద్రాబాద్ అధ్యక్షురాలు కల్పన తదితరులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు బండి అభిషేక్ ఆధ్వర్యంలో నాయకులు జలంధర్‌రెడ్డి, పాపాలాల్, విద్యాసాగర్, సందీప్, మెట్టుగూడ డివిజన్ అధ్యక్షుడు రవి తదితరులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● ఏసీపీ సర్దార్‌సింగ్

సికింద్రాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సమైక్యత, సమగ్రత, మత సామరస్యతకు ప్రతీకగా నిలిచే గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందామని మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్ పిలుపునిచ్చారు. త్వరలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో మంగళవారం సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘం హాలులో మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో ఇన్‌స్పెక్టర్ పరశురామ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గణేష్ మండపాల నిర్మాణం, వినాయక విగ్రహాల ఏర్పాటు, నిమజ్జనోత్సవ ఊరేగింపు తదితర అంశాలపై ఏసీపీ సర్దార్ సింగ్ అవగాహన కల్పించారు. కుల, మత, భాషలకు అతీతంగా ప్రజలందరినీ ఏకం చేసే మహత్తర ఉద్దేశ్యంతో వినాయక చవితి ఉత్సవాల సమావేశాలు ప్రారంభమయ్యాయని ఆయన వివరించారు. వినాయక విగ్రహాలను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయడం కంటే కూడా తక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి, ఎక్కువ సంఖ్యలో ప్రజలను ఒకచోటికి చేర్చడం ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకే గల్లీలో నాలుగైదు మండపాలు ఏర్పాటు చేయడం ద్వారా స్థానికులు గ్రూపులుగా విడిపోయే ప్రమాదం ఉన్నదని, దానికి బదులుగా ఒకటి, రెండు మండపాలను ఏర్పాటు చేస్తే ప్రజల మధ్య, నిర్వాహకుల మధ్య ఐక్యత మరింత పటిష్టమవుతుందన్న కోణంలో ఆలోచించాలని కోరారు. వినాయక మండపాల నిర్మాణం, విగ్రహాల ఏర్పాటు, నిత్య పూజలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గణేష్ నిమజ్జనోత్సవం, ఊరేగింపు తదితర అంశాల్లో ప్రజలు శ్రద్ధగా వ్యవహరించాలని ఏసీపీ సర్దార్‌సింగ్ కోరారు. నిబంధనల ప్రకారం అనుమతి తీసుకోవాలని, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వదంతులను ఏమాత్రం నమ్మవద్దని కోరారు. వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరగడానికి పోలీసు యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్, ఇన్‌స్పెక్టర్ పరశురామ్

గణేశ్ ఉత్సవ సమితి కంటోన్మెంట్ నియోజకవర్గ కమిటీ నియామకం

సికింద్రాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ కమిటీని నియమించారు. మంగళవారం సికింద్రాబాద్‌లో జరిగిన సమావేశంలో సమితి సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి ఎ.భాస్కర్, సహ ఇన్‌చార్జి నాయిని బుచ్చిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సికింద్రాబాద్ కంటోన్మెంట్ కన్వీనర్‌గా కపిల్‌బరబారి, కోకన్వీనర్‌గా శరత్‌సింగ్ ఠాకూర్‌లను ఎన్నుకున్నారు. 8వార్డులకు, మోండ మార్కెట్ డివిజన్‌కు కన్వీనర్లను, కోకన్వీనర్లను కూడా ఎన్నుకున్నారు. 1వ వార్డుకు నాగరాజ్‌ను కన్వీనర్‌గా, వెంకటాచారిని కోకన్వీనర్‌గా, 2వ వార్డుకు బి.జగన్‌ను కన్వీనర్‌గా, సిహెచ్.కిరణ్‌ను కోకన్వీనర్‌గా, 3వ వార్డుకు బబ్లును కన్వీనర్‌గా, 4వ వార్డుకు నాగభూషణంను కన్వీనర్‌గా, సచిన్‌ఖంకేను కోకన్వీనర్‌గా, 5వవార్డు కన్వీనర్‌గా విజయ్‌యాదవ్‌ను, 6వ వార్డు కన్వీనర్‌గా ఏ.బబ్లును, కోకన్వీనర్‌గా దినేష్‌ను, 7వ వార్డు కన్వీనర్‌గా ఎం.అక్షయ్‌కుమార్‌ను, కోకన్వీనర్‌గా రామ్మూర్తి శ్రీనివాస్‌ను, 8వ వార్డు కన్వీనర్‌గా గౌరీశంకర్‌ను, మోండ మార్కెట్ డివిజన్ కన్వీనర్‌గా వీరవర్ధన్‌గౌడ్‌ను, కోకన్వీనర్‌గా రాజేష్ గోగికర్‌ను నియమించారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి.శ్రీను ముదిరాజ్.

హైడ్రా లాంటి సంస్థను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలి

● 40 వేలకు పైగా ఉన్న చెరువులు, కుంటలను రక్షించాలి

● తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీను

పంజాగుట్ట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మహా నగరంలో చెరువులు, కుంటల రక్షణ కోసం ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)ను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి.శ్రీను ముదిరాజ్ సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. హైడ్రాను ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, దానిని నడిపిస్తున్న కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరం, శివారు ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాల నుంచి చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురి అవుతున్నాయని, అందులో బహుళ అంతస్తుల భవనాలు, ఫామ్ హౌస్‌లు వెలిశాయని అన్నారు. చెరువులు, కుంటలను రక్షించడానికి, సహజ వనరులను కాపాడడానికి ప్రత్యేక అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఏర్పాటు చేసిన కొన్ని రోజుల్లోనే చెరువులు, కుంటల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన పలు అక్రమ నిర్మాణాలను కూల్చి వేసిందని అన్నారు. సీఎం చొరవతో ఏర్పాటు అయిన హైడ్రాతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50 లక్షల మంది మత్స్యకారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఇలాంటి సంస్థలు ఏర్పాటు చేసి 40 వేల చెరువులను కాపాడాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికారప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, ఉప్పరవేని రంజిత్ ముదిరాజ్, ఎస్.మహేష్, పి.రాజు, తదితరులు పాల్గొన్నారు.



కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనకు బాధ్యులైన నిందితులను అరెస్టు చేయాలని కోరుతూ సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో వైద్య విద్యార్థులు చేపట్టిన సమ్మె 7వ రోజుకు చేరుకుంది.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



నిరసన తెలుపుతున్న టీజీయూఈఈయూ నాయకులు

ఆర్టిజన్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

● దక్షిణ డిస్కం ప్రధాన కార్యాలయం వద్ద టీజీయూఈఈయూ ధర్నా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల్లో స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ఐదేళ్లు పూర్తయిన ఆర్టిజన్‌లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీయూఈఈయూ) ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టిజన్లు ఖైరతాబాద్ దక్షిణ డిస్కం ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంతకుముందు మింట్ కాంపౌండ్ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీగా మింట్‌కాంపౌండ్ చౌరస్తా నుంచి దక్షిణ డిస్కం ప్రధాన కార్యాలయానికి తరలివెళ్లారు. విద్యుత్ సంస్థలు ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కార్మికులను పై గ్రేడ్‌కు ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో ఆర్టిజన్లు పాల్గొన్నారు.



హుండీని లెక్కిస్తున్న భక్తులు, అర్చకులు

బొల్లారం డౌటన్‌బజార్ శ్రీహనుమాన్ దేవాలయం హుండీ లెక్కింపు

తిరుమలగిరి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బొల్లారం డౌటన్‌బజార్‌లోని దేవాదాయ ధర్మాదాయశాఖకు చెందిన శ్రీహనుమాన్ దేవాలయంలో మంగళవారం ఈఓ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. మూడు నెలలకు గాను 44,185 రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ ఆదాయాన్ని దేవాలయం బ్యాంక్ ఖాతాలో జమచేయడంతో పాటు అభివృద్ధికి ఉపయోగిస్తామని ఈఓ మహేందర్‌రెడ్డి అన్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ అండాలు, దేవాదాయ శాఖ అధికారులు సత్యనారాయణ, విష్ణు, రాము, మాజీ డైరెక్టర్ బాబు సుందరం, భక్తులు శ్రీకర్‌రెడ్డి, వెంకటేష్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ప్రొఫెసర్ సునీల్ కుమార్



అడ్డగుట్ట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్‌గా జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ కే.సునీల్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు వైద్య ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గాంధీ మెడికల్ కాలేజీలో 1982లో ఎంబీబీఎస్‌లో చేరిన ఆయన ఉస్మానియా మెడికల్ కాలేజీలో 1993లో ఎంఎస్ పూర్తి చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయనను ప్రభుత్వం గుర్తించి వెంటనే గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించడం జరిగింది. అదేవిధంగా గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్లుగా ప్రొఫెసర్ వినయ్ శేఖర్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ శ్రీహరి (రెడియాలాజీ) ఇతర ప్రాంతాలకు బదలీ చేయగా వీరి స్థానంలో డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ కుమార్‌తో పాటు ప్లాస్టిక్ సర్జరీ హెచ్ఓడి ప్రొఫెసర్ సుభోద్ కుమార్‌లను ప్రభుత్వం నియమించింది.

సీతారాంపూర్‌ను సందర్శించిన జంపన ప్రతాప్

సికింద్రాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మంగళవారం కురిసిన భారీ వర్షానికి బోయినపల్లి సీతారాంపూర్‌లో చాలా సేపు వర్షపునీరు నిలిచిపోయింది. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌కు స్థానికులు సమాచారం అందించడంతో ఆయన అక్కడికి చేరుకున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకువెళ్లారు. బస్తీలో పర్యటించి అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వర్షపునీరు డ్రైనేజీ పైప్‌లైన్లలోకి సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ అధికారులకు ఫోన్ చేసి కోరారు. పిప్పరమెంట్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ సతీష్ కత్తుల

కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

● ఏపీపీఐ అధ్యక్షులు డాక్టర్ సతీష్

బంజారాహిల్స్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కోల్‌కతాలో మెడికల్ విద్యార్థినిపై ఇటీవల జరిగిన అత్యాచార, హత్య ఘటనను అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా ఆరిజన్ (ఎపీపీఐ) ప్రెసిడెంట్ డాక్టర్ సతీష్ కత్తుల ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానన్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో డాక్టర్లకు తగినంత భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

● డాక్టర్ జీ.వీ. వెన్నెల గద్దర్



డాక్టర్ జీ.వీ.వెన్నెల గద్దర్

బర్కత్‌పుర, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కోల్‌కత్తాలో పీజీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన దోషులను కఠినంగా శిక్షించాలని డాక్టర్ జీ.వీ. వెన్నెల గద్దర్ డిమాండ్ చేశారు. ఈ సంఘటన సభ్య సమాజం తలదించుకునేదని, ఎంతో వేదనకు గురిచేసిందన్నారు. మంగళవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి పదే పదే వల్లించే సోకాల్డ్ సనాతనవాదులు ఈ సంఘటనతో సమాజం ఎటుపోతుందో ఆలోచించాలన్నారు. పీజీ డాక్టర్ హత్యకు కారకులైన దోషులను ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చదువుతోపాటు సామాజిక బాధ్యతను నేర్పాలని, ఆడపిల్లలకు యుద్ధ విద్యలో శిక్షణ ఇప్పించాలని కోరారు.

పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం

మల్కాజిగిరి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పేద మధ్యతరగతికి చెందిన ఓ విద్యార్థి చదువుకు కాంగ్రెస్ నేత జీఎస్వీ సతీష్‌కుమార్, మయూరి మెడికల్ యాజమాన్యం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గౌతంనగర్ డివిజన్ జేఎల్ఎస్‌నగర్‌కు చెందిన అక్షయ్ మల్కాజిగిరిలోని భాష్యం స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. కొన్నిమాసాల క్రితం అక్షయ్ తండ్రి భాస్కర్ గుండెపోటుతో మరణించాడు. దీంతో విద్యార్థి స్కూల్ ఫీజు చెల్లించడం కుటుంబ సభ్యులకు భారంగా మారింది. విషయం తెలుసుకున్న జీఎస్వీ సతీష్‌కుమార్, మయూరి మెడికల్ యాజమాన్యం సంయుక్తంగా విద్యార్థి ఫీజు రూ.38 వేలు చెల్లించారు. కార్యక్రమంలో మయూరి కిరణ్, ఖన్నా, సంతోష్‌రాందాస్, సంజయ్, రాజు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

మౌలాలి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) ప్రతినిధి, న్యూట్రీషన్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ సంక్షేమ సంఘ భవనంలో ఎన్ఐఎన్ ఆధ్వర్యంలో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కందిబండ నర్సింహ్మారావు, ఎన్ఐఎన్ ప్రతినిధులు సూఫియా, వాహిణి, సుబ్బారావు, కాలనీ అధ్యక్షుడు కిరణ్ పట్నాయక్, కోశాధికారి వసంత్‌కుమార్, కాలనీవాసులు దేవేంద్రనాథ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఐఎన్ ప్రతినిధులు